
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాల గురించి అవగాహన



విద్యార్థులకు షీటీమ్, పోలీసు వారు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 30, ప్రభాతవార్త**


తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట (శామీర్‌పేట) నందు ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ ఆధ్వర్యంలో షీటీమ్ ద్వారా సైబర్ నేరాల గురించి మహిళా పోలీసులు విచ్చేసి అవగాహణ కల్పించారు. శుక్రవారం శామీర్‌పేటలోని ఆ కళాశాలలో మహిళా పోలీసులు పాల్గొని సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మొబైల్ లింక్స్ ఓపెన్ చేయవద్దని, విద్యార్థులపై వేధింపులు, అసభ్యకరంగ ప్రవర్థించే పోకిరిల పట్ల జాగ్రత్తగ ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ జరిగిన పలు కేసుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో 'చెయ్యి' జారుతుందా!

- పెద్దదిక్కులేక డీలా పడుతున్న క్యాడర్
- కొత్త నేతలు వస్తున్నారని చక్కర్లు కొడుతున్న వార్తలు
- ఎన్నికలకు ఏది సన్నాహం?
- కంచుకోటలో పట్టుకోల్పోతున్న కాంగ్రెస్
- నాయకత్వ లోపమే కారణం

**ఆమనగల్లు, డిసెంబర్27, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ కంచుకోట కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని ఆపార్టీ శ్రేణులు మధన పడుతున్నట్లు తెలుస్తుంది. స్వయం కృపారాధంతో పార్టీ మనుగడకు ముప్పు ఏర్పడే పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, అందుకు నాయకత్వ లోపమే కారణమనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అందుబాటులో ఉండవలసిన రథసారథి పట్టిపట్టన్నట్లు ఉండడంతో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి దిగజారుతుందని, ప్రజలలోకి పార్టీని తీసుకువెళ్లడంలో వెనుకబడిపోయిందనే విమర్శలు ఎదుర్కొంటున్నది. దీంతో క్యాడర్ అంథర్మధనంలో పడిపోయి ఎటూ తేల్చుకోలేక లోలోన మధనపడిపోతున్నదని ఆపార్టీ శ్రేణుల నుండి వినిపిస్తున్న ఆరోపణలు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉన్నా స్వయం కృపారాధంతో ప్రస్తుతం పార్టీ బలం చేయి జారిపోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు ఏడాది సమయం కూడా లేని ప్రస్తుత తరుణంలో నేటికి కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అందుకు సన్నదం కాలేక వెనుకబడిపోతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రజాక్షేత్రంలో తిరగకుండా సరాసరి ఎన్నికలకు వచ్చి ఓటర్లను ఎలా ప్రసన్నం చేసుకోగలమూ, ప్రజల మద్దతు ఎంతవరకు పొందగలమనే భావనతో క్యాడర్ మధనపడుతున్నట్లు భోగట్టా. గడిచిన నాల్గేళ్ళ కాలంలో హస్తం పార్టీ ప్రాభవం నియోజకవర్గంలో పెద్దగా కనిపించిన దాఖలాలు లేకపోయే సరికి, పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులు, ముఖ్య కార్యకర్తలకు పార్టీపట్ల విశ్వాసం సన్నగిల్లి ఇతర పార్టీలలోకి వెళ్ళిపోయారని పలువురు కార్యకర్తలు తెలిపారు. క్యాడర్‌కు భరోసా కల్పించవలసిన నాయకులు పార్టీలో ప్రస్తుతం ఎవ్వరూ కనిపించడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలోని మాడ్గుల, కడ్తాల, కల్వకుర్తి, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాలలోని పలు గ్రామాలలో గతంలో పార్టీ బలంగా కనిపించినా నేడు ఆపరిస్థితి మాత్రం కనిపించడంలేదంటున్నారు. కొన్ని మండలాలలో అనుభవం లేని కార్యకర్తలకు ముఖ్య పదవులు అప్పగించి చేతులు కాల్చుకుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన నాయకత్వం లేక క్యాడర్ బలహీనంగా మారిందన్నది పార్టీలో అంతర్గతంగా వినిపిస్తున్న ఆరోపణలు. 2018 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి తరువాత కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి చుట్టపు చూపుగా అన్నట్లు అప్పడప్పుడు నియోజకవర్గంలో పర్యటించినా క్యాడర్‌లో జోస్ నింపే కార్యక్రమాలు, ప్రజలకు దగ్గరయ్యే చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నది బహిరంగంగా



వినిపిస్తున్న ఆరోపణలు. తమ నాయకుడు ఏదో అలా వచ్చి ఇలా వెళుతున్నారే తప్ప పార్టీ శ్రేణులలో ఆవహించిన నిరాశను పూర్తి స్థాయిలో తొలగించలేకపోతున్నారనే అపవాదు కాంగ్రెస్‌పార్టీని వెంటాడుతుందని క్యాడర్ ఆవేదన వెళ్ళగక్కుతున్నారు. కాగా కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికలలో త్రిముఖ పోటీ జరుగుతుంటుంది. బిఆర్ఎస్, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలు సమ ఉజ్జులుగా బలంగా కనిపిస్తుంటాయి. కాంగ్రెస్‌పార్టీ ఇలా ఉంటే వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ఎలా ఎదుర్కొంటాయని ప్రశ్నిస్తున్నారు. గత రెండు పర్యాయాలు నువ్వా నేనా అన్నట్లు స్వల్ప ఓట్ల మెజార్టీతో గట్టెక్కిన చరిత్ర ఆయా పార్టీలకు ఉన్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత జరిగిన 2014 సాధారణ ఎన్నికలలో రాష్ట్రం మొత్తం టిఆర్ఎస్ గాలి వీచినా కల్వకుర్తిలో అన్యూహంగా ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో కాంగ్రెస్‌పార్టీకి కల్వ కుర్తి నియోజకవర్గం ఎందుకు కంచుకోటగా పేరు పడిందో అర్థమ వుతుంది. కానీ 2018 ఎన్నికలలో అన్యూహ్యంగా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైంది. మూడో స్థానంతో సరిపెట్టుకుంది. ఆ తరువాత నుండి కాంగ్రెస్ పార్టీ భిన్న పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఏఐసి సిలో బాధ్యతలు స్వీకరించడంతో మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచం ద్‌రెడ్డి నియోజకవర్గానికి కావలసినంత సమయం కేటాయించలేకపోతున్నారు. దీంతో పార్టీ క్యాడర్‌లో జవసత్వాలు నింపే నాయకుడు లేక పార్టీ శ్రేణులు అయోమయానికి గురికా వలసి వస్తున్నదని పేర్కొంటున్నారు. దీంతో పార్టీ మనుగడపైనే అనుమానాలు రేకిత్తిస్తున్నాయని పార్టీ శ్రేణులు అంతర్గతంగా అనుకుంటున్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి నియోజకవ ర్గానికి దూరంగా ఉంటున్నారనే అపవాదును మూటగట్టుకోవడంతో ఆయన స్థానంలో తలకొండ పల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ లేదా ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డిలు వచ్చే ఎన్నికలలో పార్టీ తరపున పోటీ చేస్తారనే వార్తలు జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. దీంతో గత కొంతకాలంగా పార్టీలో తెలియని అయోమయాన్ని క్యాడర్ ఎదుర్కొంటుంది. దీంతో నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మె ల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి డిసెంబర్ మొదటి వారం లో కడ్తాల మండలంలోని ఓ ఫాంహౌస్‌లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికలలో పార్టీ తరపున తనే పోటీ చేస్తానని ధీమాతో తెలిపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా పద వులు అనుభవించి పట్నం గద్ద ఎక్కిన నాయకులు పార్టీ బాగోగులు గాలికి వదలడంతో పార్టీ పరిస్థితి తెగిన గాలి పటంలా మారిందని పార్టీ వర్గాలు మండిపడుతున్నాయి. దివంగత నేతల జయంతి, వర్ధం తి కార్యక్రమాలకు వచ్చి ఫోటోలు దిగి వెళ్ళిపోతున్నారే తప్ప క్యాడర్ లో నెలకొన్న నిరాశ నిస్పృహలు తొలగించలేక పోతున్నారని క్రింది స్థాయి కార్యకార్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికలకు ఏడాది సమయం కూడా లేకపోవడంతో నియోజకవర్గంలో ప్రజలు కాంగ్రెస్‌పై సెటైర్లు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నాళ్ళుగా పార్టీకి ముఖ్య నాయకులు దూరంగా ఉండడంతో కార్యకర్తలే పార్టీ బాధ్యతలను భుజాన వేసుకుని ముందుకు తీసుకుపోతున్నారు. కాగా టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డికి జన్మనిచ్చిన నియోజకవర్గం కావడంతో వచ్చే ఎన్నికలను ఆయన ప్రతిష్టాత్మాకంగా తీసుకుని పార్టీని గట్టేకిస్తారనే చిరు ఆశలతో క్యాడర్ ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది.

## హకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు వీడ్కోలు

-శీతాకాల విడిది ముగించుకుని ఢిల్లీకి పయనం

-పాల్గొన్న గవర్నర్,స్పీకర్,చైర్మన్,మేయర్,సిఎస్,డిజిపి,జిల్లా కలెక్టర్



.హకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు వీడ్కోలు పలికిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 30, ప్రభాతవార్త**

భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు హకీంపేట్ ఎయిర్‌పోర్టులో మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ వీడ్కోలు పలికారు. శుక్రవారం సాయంత్రం హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో 3.55గంటలకు రాష్ట్రపతి బయలు దేరారు. నగరంలోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఐదు రోజుల పాటు శీతాకాల విడిది చేసి ముగించుకుని ఢిల్లీకి శుక్రవారం సాయంత్రం హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని ఢిల్లీ బయలు దేరారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము వెళుతున్న సందర్భంగ వీడ్కోలు పలకటానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసైసౌందర్యరాజన్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, మంత్రి సత్యవతిరాథోడ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వముఖ్య కార్యదర్శి సోమేశ్‌కుమార్, డిజిపి మహేందర్‌రెడ్డిలు హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని రాష్ట్రపతికి వారు వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి త్రివిధ దళాల ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు, ఎయిర్‌పోర్టు అధికారులు పాల్గొని వీడ్కోలు పలికారు. దీనిలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌తో పాటు సైబరాబాద్ సిపి స్టీఫెన్‌రవీంద్ర, డిసిపి సందీప్, ఆర్‌అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌మూర్తి, పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, నోడల్ అధికారి రవి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**..రాష్ట్రపతి పర్యటన విజయవంతం..**అధికారుల పాత్ర అభినందనీయం..మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శీతాకాల విడిది పర్యటన విజయవంతం చేయటంలో జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారుల పాత్ర ఎంతో ఉందని కృషి అభినందనీయమని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. అధికారులు బాధ్యతాయుతంగ విధులు నిర్వహించారని ఆయన అభినందించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి పర్యటన ముగించుకుని ఢిల్లీ బయలు దేరటంతో హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ఆమెకు జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు ఘనంగ వీడ్కోలు పలికారు. ఈ నెల 26న హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నప్పటి నుంచి ఐదు రోజుల పాటు శుక్రవారం తిరిగి వెళ్లె వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అధికారులు సమన్వయంతో ఉండి బాద్యతాయుతంగ విధులు నిర్వహించినందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు. పోలీసు అధికారులు,సిబ్బంది, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, విద్యుత్, అటవీ, డిఎంఅండ్‌హెచ్, సివిల్, అగ్నిమాపక, పలు శాఖల అధికారులు పనిచేయటం వల్ల కార్యక్రమం విజయవంతం అయిందన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలి: ఎంపీడీవో

**యాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై పాలకవర్గాలు దృష్టిసారించాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని నల్లవెల్లి, గడ్డమల్ల య్యగూడ గ్రామాల్లో పర్యటించి గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పంచాయితీ కార్యదర్శులకు ఆమె పలు సూచనలు చేశారు.

## మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం కృషి

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, తదితరులు

**మహేశ్వరం, డిసెంబర్ 30, (ప్రభాతవార్త) :** రాష్ట్ర వ్యాప్తంగా వైకుంఠధామాల నిర్మాణం చేపట్టి మౌళిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలోని సర్దార్‌నగర్ 11వ వార్డు, తుక్కుగూడ 14వ వార్డు, ఇమాంగూడ 6వ వార్డు, మంఖాల్ 7,8వ వార్డులు, రావిరాల 3వ వార్డులో 44 లక్షల వ్యయంతో వైకుంఠ ధామాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు వైకుంఠధామాలు అందుబాటులో లేక చివరి మజిలీ సమయం అష్టకష్టాలు పడుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టిందన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నన్ను కలవడానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు బొకేలకు బదులు విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, స్టడీ మెటీరియల్, స్టేషనరీ మెటీరియల్ తీసుకురావాలని సూచించారు. మంత్రి సూచన మేరకు 7వ వార్డు కౌన్సిలర్ బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్ మంఖాల్ అంగన్‌వాడీ పాఠశాలను 84వేల రూపాలయతో సుందరీకరణ చేయించడంతో అభినందించారు. చిన్నారులతో కాసేపు మాట్లాడి పిల్లందరికీ చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకట్రాం, మున్సిపాల్ చైర్మన్ కె.మధుమోహన్, వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు రెడ్డిగళ్ల సుమన్, బి.తేజస్విని, సప్పిడి రాజు, బి.రవినాయక్, బాకీ విలాస్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

నూతన సంవత్సర వేడుకలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఎస్పీ కోటి రెడ్డి మాట్లాడుతూ... నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి పోలీస్ డిపార్ట్‌మెం ట్ తరుపున కొన్ని సలహాలు,సూచనలు ఇవ్వడం జరుగుతుందని వాటిని ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించాలని సూచించారు.డిజె మరియు సౌండ్ బాక్స్‌లకు,పెద్ద పెద్ద శబ్దాలకు ఎలాంటి అనుమతులు లేవుని రిసార్ట్ మరియు ఫామ్ హౌస్‌లపై ప్రత్యేకమైన నిఘా ఉంటుందని రిసార్ట్ మరియు ఫార్‌నమ హౌస్‌లలో ఎలాంటి ఆశ్లీలత కార్యక్రమాలు జరపకుడాదని పేర్కొన్నారు.మద్యం తాగి రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేసిన వాహన నియామ నిబంధనలను పాటించకుండా వాహనాలు నడిపితే వారి వాహనాలు సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.31 డిసెంబర్ అర్ధరాత్రి సమయంలో నూతన సంవత్సరం వచ్చిన సందర్భంగా ర్యాలీలు,బైక్ ర్యాలీలు అనుమతి లేదన్నా రు.31 రాత్రి నుండి నూతన సంవత్సరం ఉదయం సమయం వరకు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబందీ వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని కావును వాహనాదారులు పోలీసులకు సహకరించి నియమ నిబంధనలు పాటించాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హెచ్చరించారు.

## భగ్గుమన్న హిందూ సంఘాలు

### -జిల్లా వ్యాప్తంగా అయ్యప్ప స్వాముల నిరసనలు



నిరసన వ్యక్తం చేస్తున్న స్వాములు.

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

అయ్యప్ప స్వామి జన్మనుద్దేశించి కించపరిచేలా మాట్లాడిన బైరీ నరేష్ వ్యాఖ్యలకు నిరసనగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా హిందూ సంఘాలు భగ్గుమన్నాయి. జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూరు, కోడంగల్ నియోజకవర్గాలలోని అన్ని మండలాలలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అయ్యప్ప స్వాముల చేపట్టిన నిరసన కార్యక్రమాలకు హిందూ సంఘాలు, అయ్యప్ప భక్తులు మద్దతు తెలిపారు. బైరీ నరేష్ అయ్యప్ప స్వామి జననంపై అనుచిత వ్యాఖ్యలు చేసి అయ్యప్ప భక్తులు, స్వాములు, ప్రజల మనోభావాలు దెబ్బతీశారని మండిపడ్డారు. హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా, దేవుళ్లను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం, ఎగతాళి చేయడం ఫ్యాషన్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామిని ఎగతాళి చేస్తూ మాట్లాడిని బైరీ నరేష్‌ను వెంటనే ఆరెస్టు చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వాముల నిరసనలకు వెంటనే స్పందించిన పోలీసులు బైరీ నరేష్‌పై కేసు నమోదు చేశారు.

**మత విద్వేషాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : ఎస్పీ కోటిరెడ్డి**

మత విద్వేషాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ...అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు సబబు కాదుని ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినా ఇతరుల మనోభావాలకు ఇబ్బంది కలిగే విధంగా మాట్లాడినా లేదా ప్రవర్తించినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.బైరీ నరేష్ పై కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని చట్ట ప్రకారం శిక్ష పడేటట్లు చూస్తామని జిల్లాలో ఎక్కడైనా సమావేశాలు నిర్వహించేటప్పుడు మీటింగ్ నిర్వాహకులు ఇలాంటి వారిని ప్రోత్సహించకూడదని ఇలాంటి వారిన్ని ప్రోత్సహించి శాంతికి విఘాతం కలగచేసిన నిర్వాహకులపైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.

## సద్భావనతో కూడిన ఆలోచనలు జీవితాన్ని సన్మార్గంలోకి తీసుకెళ్తాయి

-మానవులంతా సత్యంగా జీవించాలి

**కడ్తాల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

సద్భావనతో కూడిన ఆలోచనలు జీవితాన్ని సన్మార్గంలోకి తీసుకెళ్తాయని, సత్యవంతంగా ఉంటేనే జీవితం ఆనందమయమవుతుందని, ప్రతి మానవుడు సత్యవంతులుగా జీవించాలని ధ్యాన గురువు ది ఇండియన్ పిరమిడ్ స్పిరిచ్యువల్ మూవ్‌మెంట్ సొసైటీస్ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ సతీమణి స్వర్ణమాల పత్రీ అన్నారు. ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 రోజుల పాటు డిసెంబర్ 21 నుంచి 31 వరకు కడ్తాల్ మహేశ్వర పిరమిడ్‌లో చేపడుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం, మహిళా ధ్యాన మహాచక్రం-4 వేడుకలు శుక్రవారం 10వ రోజుకు చేరుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది ధ్యానులు హజరై పత్రీజీ శక్తిస్థల్‌కు ధ్యానంతో నివాళులర్పిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు నిర్వహిస్తున్న ప్రాత:కాల ధ్యానానికి వేల మంది పిరమిడ్ మాస్టర్లు హజరయ్యారు. అనంతరం స్వర్ణమాల పత్రీ మాట్లాడుతూ సత్యవంతంగా జీవించడంతో పాటు సాధన చేస్తే జీవితం శివమయమవుతుందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, మన జీవితం మన ఆలోచన విధానంలో ఇమిడి ఉంటుందని, మన ఆలోచనలు ఏ విధంగా ఉంటే మన జీవితం కూడా అదే విధంగా ఉంటుందని ఆము తెలిపారు. చెడు భావాలతో కూడిన ఆలోచనలు చెడు భావాల్లోకి తీసుకొని వెళ్తాయని, ఎప్పుడు మంచి ఆలోచనలతో ఉంటే జీవితం అద్భుతంగా ఉంటుందన్నారు. ఆరోగ్యంగా ఉంటే వేల సంవత్సరాలు కూడా జీవించవచ్చునని ఆమె ధ్యానులకు తెలిపారు. మన మైండ్ అనేది సాఫ్ట్‌వేర్ లాంటిది, మన శరీరం హార్డ్‌వేర్ లాంటిదని, ఆ యొక్క సాఫ్ట్‌వేర్ చేసేటటువంటి విధానం, ఆలోచనలే బట్టి మన శరీరం పనిచేస్తుందన్నారు. పిరమిడ్ మాస్టర్లు ధ్యాన ప్రచారం ద్వారా చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ వేడుకల్లో శృతిలయ కల్చరర్ అకాడమీ ఆమనగల్లు ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, పిరమిడ్ మెడిటేషన్ చానెల్ డైరెక్టర్ నవకాంత్, మారం శివప్రసాద్, మేనేజింగ్ ట్రస్టీ బాలకృష్ణ, కంచె రఘురాం, తటవర్తి వీర రాఘవరావు, రాయ జగపతి రాజు, కిషన్‌రెడ్డి, మారిసోల్, అంటోని మాధవి, పత్రీజీ కూతుళ్లు పరిణత పత్రీజీ, పరిమళ పత్రీజీ, ట్రస్ట్ సభ్యులు రాంబాబు, సాంబశివరావు, హన్మంత్‌రాజు, బాలకృష్ణ, నవకాంత్,జయశ్రీ శ్రీరామ్, గోపాల్, దామోదర్‌రెడ్డి, మాధవి, లక్ష్మి, జ్యోతి, శృతీలయ కల్చరర్ అకాడమీ వ్యవస్థాపకులు దార్ల చిత్తరంజన్‌దాస్, అకాడమీ సలహాదారు పాపిశెట్టి రాము, శ్వేత, జ్యోతి, తిరుపతిగౌడ్, సభ్యులు ధనలక్ష్మి, సరిత, నాగర్జున, మాస్టర్ మనోజ్, సాహితి, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన



శృతిలయ కల్చరర్ అకాడమీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

## మాకు న్యాయం చేయండి

-చందన్‌వెళ్లి భూనిర్వాసితులు జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదు



న్యాయం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిన చందన్‌వెళ్లి భూనిర్వాసితులు

**షాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**

తమకు రావాల్సిన భూపరిహారం అక్రమార్కులు కాజేశారని, ఏళ్లు గడుస్తున్న మాకు న్యాయం జరగలేదని, వెంటనే మా పరిహారం మాకు ఇప్పించండి అంటూ చందన్‌వెళ్లి భూనిర్వాసితులు కలెక్టర్‌ను కోరారు. ఈమేరకు వినతి పత్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డీఆర్‌వో హరిప్రియాకు శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ.... తాతల కాలం నుండి ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మా భూములను ప్రభుత్వం కంపెనీల ఏర్పాటుతో తీసేసుకుందన్నారు. ఆ భూమికి ప్రభుత్వం ఇచ్చిన పరిహారాన్ని సైతం కొందరు ప్రజాప్రతినిధులు,అక్రమార్కులు, అధికారులు కాజేసి అర్హులైన తమకు అన్యాయం చేశారన్నారు. నాకు న్యాయం చేయాలని అప్పటి నుండి ప్రభుత్వాన్ని కోరుతున్న పట్టించుకోవడం లేదన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదంటూ గత 155రోజులుగా నిరవధిక రిలే నిరాహార దీఓలు చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఉన్నత స్థాయి అధికారులచే విచారణ జరిపి తమకు తగు న్యాయం చేయాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. మా ఫిర్యాదుపై స్పందించిన డీఆర్‌ఓ విచారణ జరిపి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు, రాంబాబు గౌడ్, బైండ్ల నర్సింలు, గూడూరు ఎల్లేష్, బతిగారి దయాకర్, కావాలి నర్సింలు, భాగ్యమ్మ, గుండాల మంజుల, పుష్పమ్మ, బుగ్గమ్మ, సుగుణమ్మ, చిన్నయ్య, గుండాల నర్సింలు, పరిదిద్దున్, మల్లేష ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేస్తాం : సర్పంచ్‌లు

- సర్పంచుల అనుమతులు లేకుండా డబ్బులు డ్రా
- పంచాయతీ నిధుల దారి మళ్లింపు
- తండాలపై ప్రభుత్వం చిన్నచూపు


ధర్నా చేస్తున్న సర్పంచులు

**బషీరాబాద్, డిసెంబరు 30,ప్రభాతవార్త:**
గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఖాతాల్లో 9 నెలల నిధులను విడుదల చేసిందని, ఆ నిధులను తెలంగాణ ప్రభుత్వం దారి మళ్ళించటంతో ఈ విషయం తెలుసుకున్న బషీరాబాద్ మండల సర్పంచ్‌లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు పూడూరు ప్రియాంక ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బషీరాబాద్ మండల ప్రజాపరిషత్తు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఫైనాన్స్ నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించటం సరికాద న్నారు.గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తుంటే సర్పంచ్‌లకు కేటాయించాల్సిన నిధులను బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుమీద నిధులను మళ్ళించి సర్పంచులను రోడ్డుపాలు చేయొద్దన్నారు.రెండు రోజుల్లో తమ ఖాతాల్లో డబ్బులు వేయకుంటే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామ న్నారు. సర్పంచ్‌లకు తెలియకుండాః మారుతున్న కాలనీకి అనుగుణంగా స ర్పంచ్‌ల డిజిటల్ కీ (సంతకాలు) లు మండల అధికారుల చేతుల్లో ఉండటంతో కేంద్రం విడుదల చేసిన డబ్బులు డ్రా చేసి ఉంటారని సర్పంచ్‌లు పేర్కొన్నారు. సర్పంచ్‌లకు తెలియకుండానే మండల అధికారులు పంచాయతీ విద్యుత్ బిల్లుల చెల్లించినట్లు అధికారులు పేర్కొన్నట్లు సర్పంచ్‌లు తెలిపారు.

**తండాలపై చిన్న చూపుః** బషీరాబాద్ మండల పరిధిలో 36 గ్రామ పంచాయతీ లు ఉండగా వీటిలో 20 గ్రామాలకు నూతన పంచాయతీ భవనాల నిర్మాణాల కు జబితా విడుదల చేశారని నూతనంగా ఏర్పడ్డా గిరిజన పంచాయతీలకు, పంచాయతీ భవనాలు లేక అద్దె భవనాలలో పాలన కొనసాగిస్తున్నామన్నారు. తండాలలో నూతన పంచాయతీ భవనాల ఏర్పాటుకు అధికారులు,బిఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని గిరిజన సర్పంచులు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు రవీందర్.సర్పంచ్‌లు భీమప్ప, దశర థ్,దేవ్‌సింగ్,నారాయణ,వెంకటయ్య,విష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో నాగారం నెంబర్ వన్: చైర్మన్ చంద్రారెడ్డి

14,16వ వార్డులలో అభివృద్ధి పనులకు భూమిపూజ



**నాగారం డిసెంబర్30,ప్రభాతవార్త :**
అభివృద్ధిలో నాగారం మున్సిపాలిటీని జిల్లాలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నా రు.మున్సిపాలిటీ పరిధిలోని 14వ.వార్డు ఇందిరా ప్రియదర్శిని కాలనీలో 13.80 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులను 16వ వార్డు రాజ్ సుఖ్ నగర్ కాలనీలో 15.30లక్షల రూపాయల తో సిసి రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ చంద్రారెడ్డి కొబ్బరి కాయ కొట్టి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరిం చాలని చైర్మన్ చంద్రారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్,బదనా పురం శ్రీనివాస్,మోకు జగన్మోహన్ రెడ్డి,పార్టీ వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆశీస్సులతో అందరికి మంచి జరగాలి

స్వాములకు అన్నదానం చేసిన సర్పంచ్ వెంకట్ రెడ్డి


అన్నదాన ప్రభువు సర్పంచ్ వెంకట్ రెడ్డిని ఆశీర్వదిస్తున్న గురుబ్రహ్మ సతీషన్ నాయర్ గురుస్వామి

**నందిగామ డిసెంబర్30,ప్రభాతవార్త :**
నందిగామ మండలం అయ్యప్ప స్వామి దేవాలయంలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి శుక్రవారం స్వాములకు అన్నదానం చేశారు. అంతకు ముందు గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి గురుస్వామి ఆశీస్సులు అందు కున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం తమ పూర్వజన్మ సుకృతమ న్నారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు దీవెనలు ప్రజలందరికి ఉండాలని అందరికి మంచి జరగాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన ప్రభువు స ర్పంచ్ వెంకట్ రెడ్డిని పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ వేడుకల్లో గురుస్వాములు బి.లక్ష్మయ్య యాదవ్,దేపల్లె అశోక్ గౌడ్,బి.సుదర్శన్ గౌడ్,జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం. ప్రియాంక,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి, అడ్వకేటు జీ.శ్రీనివాస్ రెడ్డి,బి.జంగయ్య గౌడ్,తుప్పుడు నర్సిం హ్మ,సోమ సూరి,నేరేళ్ల దామోదర్ రెడ్డి,బి.శ్రీనివాస్ రెడ్డి, దార సురే ష్,లింగం,జాంగారి రాములు,గ్రామస్తులు, స్వాములు, పాల్గొన్నారు.

## ముగిసిన బిజెపి శిక్షణ శిబిరం కార్యక్రమం



ముగింపు సభలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 30, (ప్రభాతవార్త) :**
బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యాదీష్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ప్రశిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంఛార్జీ అందెల శ్రీరాములు, అంజన్‌కుమార్‌గౌడ్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్యగౌడ్, జీఎస్‌లు సుదర్శన్‌రెడ్డి, అర్జు న్‌రెడ్డి, కన్వీనర్ ఎల్మేటి దేవేందర్‌రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, మహేశ్వరం మండల అధ్యక్షులు మాధవాచారి, లక్ష్మన్, యాదయ్య గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, బూర దిలీప్‌గౌడ్, పగడాల శ్రీశైలం సహా బీజేపీ, బీజేవైఎం మండల, జిల్లా నాయకులు, సర్పంచులు, ఎంపీ టీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అమీర్ పేట జన్వ జంగ య్య ఫంక్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు బీజేవైఎం శిక్షణ తరగ తులు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ మాతృ మూర్తి హీరాబెన్ చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు.

## మనబస్తీ-మనబడీలో పాఠశాలల అభివృద్ధి: పావని


పాఠశాల తరగతి గది నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని

**ఘట్‌కేసర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం మనబస్తీ-మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠ శాలల అభివృద్ధికి నిధులు కేటాయించి అవసరమై సౌకర్యాలను కల్పిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాద వ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 17వ వార్డులోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం మనబస్తీ-మనబడీ కార్యక్రమం లో భాగంగా తరగతి గది నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.14 లక్షల నిధులతో పాఠశాలలో విద్యార్థులకు అదనపు తరగ తి గది నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించారు. సర్కారీ బడులను ప్రైవేటుకు దీటు గా అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. శిథిలావ స్థలో ఉన్న పాఠశాల భవనాలను తొలగించి వాటి స్థానంలో నూత న భవనాలను నిర్మాణం చేస్తారని, ప్రభుత్వ తెలుగు పాఠశాలలను ఇంగ్లీష్ మీడియంలోకి మార్చారని విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్య క్రమంలో కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, మున్సిపల్ ఏఇ నరేశ్‌కు మార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాకేశ్, మాజీ వార్డుసభ్యులు సల్లూరి నర్సింగ్‌రావు, నాయకులు బర్ల హరిశంకర్, నరేశ్, శ్రీధర్, వరల క్ష్మి, శిరీష, సునీత తదితరులు పాల్గొన్నారు.


బ్రహ్మకుమారిస్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్టరంగారెడ్డి, బ్రహ్మకుమారిస్ సభ్యులు బాల్‌రెడ్డి, వేణుగోపాలాచారి, పాండు యాదవ్, గోపాల్, వెంకటరెడ్డి, దయానంద్,లత, శశికళ, భాగ్యలక్ష్మి, స్రవంతి, సువర్ణ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

## సమాజ మార్గ దర్శకులు ఉపాధ్యాయులు

-శాశ్వతమైనవి విద్య,విజ్ఞానం మాత్రమే

-బోధన అభ్యాసన సామాగ్రి మేళలో జడ్పీవైస్ చైర్మన్


నందిగామలో మండల స్థాయి బోధన అభ్యాసన ప్రదర్శనను తిలకిస్తున్న నాయకుల దృశ్యం

**నందిగామ డిసెంబర్30,ప్రభాతవార్త :**
ఏ సంపదలు అక్కరకు రావని,శాశ్వతంగా ఉండేది విద్య,విజ్ఞానం మాత్రమేనని వాటిని విద్యార్థిని ,విద్యార్థులు అందిపుచ్చుకునేలా కృషి చేయాల్సిన బాధ్యత తల్లీదండ్రులు, ఉపాధ్యాయులదేనని జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.శుక్రవారం నందిగామ మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి బోధన అభ్యాసన మేళను 31 పాఠశాల నుండి వచ్చి ఉపాధ్యాయులు ప్రదర్శించా రు.సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి జడ్పీవై స్ చైర్మన్,ఎంపిపి ఎం.ప్రియాంకలు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా జడ్పీవైస్ చైర్మన్ మాట్లాడుతూ...భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా చిన్నారు ల కోసం,విద్య కోసం వారి అభ్యున్నతి కోసం మన ముఖ్యమంత్రి కెసిఆర్ మాదిరిగా పాటు పడిన దాఖలాలు లేవన్నారు.ఎంపిపి ప్రియాంక మాట్లాడుతూ... ఉపాధ్యా యులు సమాజ మార్గ దర్శకులన్నారు.విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించేలా కృషి చేయాలన్నారు.విద్యార్థులకు అర్థమ య్యేరీతిలో విద్యా సామాగ్రిని తయారు చేయడం పట్ల ఉపాధ్యాయులను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణా రెడ్డి,నందిగామ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రత్నయ్య,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎ.వి దీనిష్,ప్రైమరీ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ కోర్న నర్సిం లు,హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు,వైస్ చైర్మన్ భాగ్య,ఆయా గ్రామాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమటీల ఎన్నిక

**జిల్లేడు చౌదరిగూడ, డిసెంబర్ 30,(ప్రభాతవార్త):** జిల్లేడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో బూత్ కమిటీలను శుక్రవారం ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. గ్రామంలోని 93వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా పవన్‌కుమార్, 92వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా యాదగిరి, ఉపాధ్యక్షుడిగా లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌లను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య, మండల అధ్యక్షుడు కుర్మయ్య, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

**కొత్తూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**
కొత్తూర్ పురపాలిక పరిధిలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యే అంజ య్యయాదవ్ సహకారంతో చేగూర్ రోడ్డు నుంచి కుమ్మరిగూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని రోడ్లను సుందరంగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈరోడ్డు నిర్మా ణంతో కుమ్మరిగూడ ప్రజలకు ఇబ్బందులు తీరుతాయన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేంద ర్‌గౌడ్, జయమ్మజనార్దన్‌చారి, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య, ఎంపీటీసీ రాజేంద ర్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు నందు, కుమ్మరి వెంకటేష్, వెంకటయ్య, సత్తయ్య, పీర్లగూడెం శ్రీశైలంగౌడ్, ప్రభాకర్, శివశంకర్, పిర్లగూడెం కృష్ణయ్య, బిక్షపతి, ఆంజనేయులు, ప్రవీణ్, వెంకటేష్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## నక్కర్త మేడిపల్లి విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ


విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

**యాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**
మండలంలోని నక్కర్త మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశా ల విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి, అమెజాన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పౌష్టికాహారం, రాగి జావ, పల్లీ పట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పౌష్టికాహారం పంపిణీని పరిశీలించి స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయురాలు జ్యోతిరెడ్డి, ఉపసర్పంచ్ సత్తమ్మ కృష్ణ, వార్డు సభ్యులు దేంది సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక పోటీలు

**యాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**
జాతీయ యువజనోత్సవాలు 2023లో భాగంగా జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం వారి ఆధ్వర్యంలో జానపద సంగీతం, జానపద నృత్యం, ఉపన్యాసం, కబడ్డి తదితర అంశాలలో పాల్గొనేం దుకు ఈ నెల 3వ తేదీన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15-29 స ంవత్సరాల మధ్య వయస్సు కలిగిన రంగారెడ్డి జిల్లాకు చెందిన యువతీ యువకులు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హుల న్నారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జాతీయ స్థాయిలో జరిగే యువజనోత్సవాల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల కళాకారులు తమ బయోడేటాను జనవరి 2వ తేదీ లోపు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో అందజేయాలనా న్నరు.

## ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలకు మంత్రికి ఆహ్వానం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ చైర్మన్ కొండల్ రెడ్డి మంత్రి మల్లారెడ్డికి ఆహ్వాన పత్రికను శుక్రవారం అందజేసినట్లు తెలిపారు. ముక్కోటి ఏకాద శిని పురస్కరించుకుని యంనంపేట్‌లోని శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి దేవాలయం ముస్తాబు చేశారు. ముక్కోటి ఏకదశి పూజా కార్య క్రమానికి మంత్రి మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు ఆల య కమిటీ చైర్మన్ పోలగోని రాజేశ్ గౌడ్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెం టు జి. బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, స్థానిక నాయకులు నర్రీ కాశయ్య, వెంకట స్వామి గౌడ్, మెట్టు రాజు యాదవ్, రవీందర్, నరేందర్, నిర్మల, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


యంనంపేట్‌లోని శ్రీ భూనీళ సమేత రంగనాథ స్వామి దేవాలయ ముక్కోటి పూజోత్సవాలకు రావాల్సిందిగా మంత్రికి మల్లారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మున్సిపల్ నాయకులు.

## నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుంది : చైర్మన్



**నాగారం డిసెంబర్30,ప్రభాతవార్త :** నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీకి చెందిన ఆనంద్ బాబుకు ముఖ్య మంత్రి సహాయనిధి నుండి మంజూరైన 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారునికి చైర్మన్ చంద్రారెడ్డి అందజే శారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకుడు అన్నం రాజు సురేష్,కౌకుంట్ల ప్రభాకర్ రెడ్డి,గణపురం కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల క్యాలెండర్ ఆవిష్కరణ



**తలకొండపల్లి డిసెంబర్30,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ముస్లిం మైనార్టీలతో కలిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వారి ముస్లిం,మైనార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ కోన రవి కుమార్,ఎంపిటిసి మల్లికేడి అంబాజీ ,ఉప సర్పంచ్ అజీజ్,మాదాయపల్లి సర్పంచ్ మదిగట్ల హైమావతి రామస్వామి,మైనార్టీ నాయకులు సందాని,ఇర్ఫాన్,రషీద్,ఖలీల్,నయుం,షకిల్,గ్రామస్తులు ఏన్నం వెంకట రెడ్డి,అశోక్ రెడ్డి,సి.నాగేష్,ఆర్.రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**తలకొండపల్లి డిసెంబర్30,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన మాల పెంటమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న ఐఖ్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తన ఫౌం డేషన్ ద్వారా కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ఫౌం డేషన్ సభ్యులు ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహేష్, ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్,భరత్ రెడ్డి,కిషన్ కొల శ్రీను,ఆలకుంట శీనురమేష్,చంద్రయ్య,ముత్యాలు అంజయ్య,వజ్రం,పాల్గొన్నారు.

## గ్రామ కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న మండల నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 30,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. గ్రామం కమిటీ అధ్యక్షుడిగా గుండు అంజయ్య, యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఉగ్గి మల్లేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల కన్వీనర్ మల్లేష్, బోల రాజు, నర్సింహులు, నరేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని వినతి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 30, (ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల నుంచి అక్రమ డిప్యూటేషన్‌పై వెళ్లిన వారిపై చర్యలు తీసుకుని వారి డిప్యూటే షన్‌ను రద్దు చేయాలని ఎస్ఎంసీ చైర్మన్ బాల్‌రాజు జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసినట్లు శుక్రవారం తెలిపారు. పాఠశాలలో ఇప్పటికే ఇద్దరు ఉపా ధ్యాయులు తక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోవడం వల్లన విద్యార్థులకు సరైన విద్యా అందడం లేదని ఆయన పెర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించి తమ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని ఆయన కోరారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**షాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**
పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కుమ్మరిగూడ సర్పంచ్ పోనమోని కేతన రమేష్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం షాబాద్ మండ ల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో చేవెళ్లకు చెందిన పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల వైద్యులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో వైద్యులు ప్రజలకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఉచిత వైద్య శిబిరా లు పేదలకు దేవుడిచ్చిన వరంలాంటివన్నారు. పేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు వినియో గించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింహ్మారెడ్డి, గ్రామస్థులు రమేష్‌యాదవ్, నర్సింలు, బుక్క రవి, అవిలాష్, రమేష్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.


-ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సర్పంచ్

## బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలి


ఆందోళన చేస్తున్న స్వాములు, వివిధ పార్టీల నాయకులు


అయ్యప్ప స్వాములపై అనుచిత వాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ఎస్ఐ ఖుయ్యుంకు పిర్యాదు చేసిన శ్రీ సద్గురు శంకరమ్మ మాత కమిటీ సభ్యులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

**శంకర్‌పల్లి మండలంలో**

**శంకర్‌పల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** భారత నాస్తిక రాష్ట్ర అధ్యక్షులు బైరి నరేష్ హిందూ దేవతల మీద, శివుడు, విష్ణువు, అయ్యప్ప జననం మీద కించపరిచే మాటలు మాట్లాడినందున శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప ఆలయం నుండి ఇంద్రారెడ్డి ప్రధాన చౌరస్తా వరకు అయ్యప్ప స్వామి భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున్న ర్యాలీగా బయలుదేరి చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి బైరి నరేష్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అతని ఫోటోకు చెప్పు లతో అయ్యప్ప స్వామి భక్తులు, ఇతర హిందూ సంఘాలు చెప్పులతో కొట్టుకుంటూ బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈసందర్భంగా స్వాములు మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ఎవరు కూడా హిందూ సమాజాన్ని హిందూ దేవతలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినచో వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిం చారు. అనంతరం హిందూ సంఘాలు ఊరేగింపుగా నినాదాలు చేస్తూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతి పత్రాన్ని సమర్పించి, బైరి నరేష్‌పై ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు దండు మోహన్‌గు రుస్వామి, మిర్యాల శ్రీనివాస్‌గురుస్వామి, అయ్యప్ప స్వాములు, పట్టణ, మండలానికి చెందిన వివిధ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న అయ్యప్ప సేవా సమితి సభ్యులు

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 30,(ప్రభాతవార్త):**
అయ్యప్ప స్వామిని దూషించిన బైరి నరేష్ పై చర్య లు తీసుకోవాలని జిల్లెడు చౌదరిగూడ మండల అయ్యప్పస్వామి సేవ సమితి సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ ఆరద్య దైవమైన అయ్యప్పపై నీచ మాటలు మాట్లాడిన వ్యక్తిని కఠినం గ శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవ సమితి సభ్యులు సురేష్ ఉన్నారు.

## తండాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి : ఎమ్మెల్యే

**కొందుర్గు, డిసెంబర్ 30, (ప్రభాతవార్త) :**
తండాలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని మండల పరిధిలోని వెంకిర్యాల సర్పంచి రాజా మోని లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం వెంకిర్యాల పంచాయితీ పరిధిలోని తాండలో ఎస్‌డీఎఫ్ 5 లక్షల వ్యయంతో నిర్మించే సిమెంట్ రోడ్డు నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మారుమూల గ్రామాలతో పాటు తండాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన సహకారంతోనే ఈ నిధులు మం జూరు అయ్యాయని, నిధులిచ్చినందుకు గ్రామ ప్రజల తరుపున ఆయన ఎమ్మె ల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్య క్షులు శ్రీధర్‌రెడ్డి, ఎఎంఎస్ డైరెక్టర్ రాజా రామేశ్వర్‌రెడ్డి, గోవింద్, నాయకులు లింగంగౌడ్, నర్సింలు, పెంటయ్య, గోపాల్, రమేష్, రాజునాయక్, పాంత్యా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచి, తదితరులు

## ఇండియా సిమెంట్ కర్మాగారం క్వార్టర్స్‌లో చోరీ

- రూ.2లక్షల విలువైన బంగారు ఆభరణాల అపహరణ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

**తాండూరు, డిసెంబరు 30, ప్రభాతవార్త :** తాండూరు మండలం మల్కాపూర్ ఇండియా సిమెంట్ కర్మాగారం క్వార్టర్స్‌లో చోరీ జరిగింది. కర్మాగారం క్వార్టర్స్‌లోని ఓ ఇంటి తాళాలను పగలగొట్టిన దొంగలు రూ. 2లక్షల విలువైన బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి కరణ్‌కోట్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఐసీఎల్ కర్మాగారంలో అసిస్టెంట్ సెక్యూరిటీ మేనేజర్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి గురువారం రాత్రి తన గదికి తాళం వేసుకుని డ్యూటీకి వెళ్లాడు. అయితే మద్యరాత్రి గుర్తుతెలియని దుండగులు ఇంటికి వేసిన తాళం పగలగొట్టి లోనికి వెళ్లి ఇంట్లో ఉన్న సుమారు రూ.2లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని పేర్కొన్నారు.

## మిట్టకంకల్‌లో ఘనంగా గంపజాతర

**పూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని కద్మూరు, రాకంచెర్ల గ్రామాల్లో శుక్రవారం గంపజాతర (వనభోజనం) ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రైతులు పండించిన వివిధ రకాల పంటలు పొలాల నుండి ఇళ్లలోకి చేరవేసిన సందర్భంగా ఇంటినిండా ధాన్యలక్ష్మీ కళకళలాడుతుండడంతో ఎల్లప్పుడు లక్ష్మీకటాక్షం ఇలాగే ఉండాలని కోరుకుంటూ పల్లెటూర్లలో ప్రతి సంవత్సరం గంపజాతర (వనభోజనం) కార్యక్రమాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఆయా గ్రామాల్లోని ప్రజలు ఉదయాన్నే లేచి స్నానాలు ఆచరించి తమ కుటుంబ సభ్యులతో కలిసి పొలాల్లోకి వెళ్లి పిండి పదార్థాలతో కూడిన వంటలు తయారుచేసి (వనదేవత), భూలక్ష్మమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్న అనంతరం వండిన వంటకాలను ఆరగించారు.

### కోంశట్‌పల్లి మాజీ సర్పంచ్ ఈశ్వరమ్మ మృతి

**మర్పల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని కోంశట్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈశ్వరమ్మ శుక్రవారం నాడు గుండె పోటుతో మృతి చెందింది. ఎమ్మెల్యే ఆనంద్ తో పాలు మండలంలోని పలువురు నాయకులు వారి కుటుంబాన్ని సందర్శించి ఆమెకు నివాళ్ళులర్పించి ఆమె కుమారుడైన మండల రైతుసంఘ అద్యక్షులు నాయబ్‌గౌడ్ పరామర్శించారు.

### యాసంగిలో రైతులు నారుమాడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం

-రైతులు పీఎం కిసాన్ ఈకైవైసీ చేసుకోవాలి

-ఎడిఎ శంకర్ రాథోడ్, ఎఓ పద్మావతి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎడిఎ శంకర్ రాథోడ్.

**బొంరాస్‌పేట్, డిసెంబర్30, ప్రభాతవార్త :**
ఎడిఎ శంకర్ రాథోడ్ మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో పీఎం కిసాన్ ఈకేవైసీకి సంబంధించి మీసేవా కేంద్రం నిర్వాహకులతో శుక్రవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 72శాతం మంది రైతులు మాత్రమే ఈకేవైసీ చేయించుకోవడం జరిగిందన్నారు. మిగత రైతులు2900మంది చేయించుకోలేదని వారు వెంటనే ఈకేవైసీ చేసుకోవాలని చేయించుకోనియెడల తరువాత విడత పీఎం కిసాన్‌డబ్బులు జమచేయడం జరగదన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతు కూడా మీసేవా ,సీఎస్‌సీ కేంద్రాలలో తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని అన్నారు. ఎఓ పద్మావతి దుద్యాల్ గ్రామంలో వరితుకాలు పరిశీలించి యాసంగి సీజన్‌లో నారుమాడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. రాత్రి పూట చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమాడిపైన వెదురు కర్రలతో ఊతం ఇచ్చి పాలతిన్‌షీట్‌ను సాయంత్రం సమయంలో కప్పి మరుసటిరోజు ఉదయం తీసివేయాలని అన్నారు. నారు ఆరోగ్యంగా పెరగటానికి పైపాటుగా యూరియా వేసినప్పుడు ఒకకిలో యూరియాతోపాటు 2గ్రాముల కార్బెండాజిమ్, మాంకో జెబ్ మిశ్రమ మందును కలిపి వేసుకోవాలి. రాత్రి సమయంలో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామున తీసివేసి కొత్త నీరు పెట్టుకోవాలని ఆమే రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ స్వాతి, మొయినోద్దీన్, రియాజ్, రైతులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**దోమ.డిసెంబర్ 30 ప్రభాతవార్త :** మండల పరిదిలోని గోడుగోని పల్లి గ్రామములో జాలరి వెంకటయ్య, దిర్సంపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మయ్య, దిర్సంపల్లి తాండాకు చెందిన శంకర్ పర్గి మండలపరిదిలోని బిజాపూర్ హైవేరోడ్డులో బైక్‌పై వెళ్ళుతూ ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అందుబాటులో లేనందున తన అనుచరులను పంపించి మృతుని కుటుంబసభ్యులను పరమార్శించారు. అనంతరం మృతుల కుటుంబసభ్యులకు ఒక్కక్కరికి5000 వేల రూపాయల చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొడుగోనిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, యంపిటిసి రాములు, దోర్నపల్లి సర్పంచ్ యాదయ్యసాగర్, పోతతిరెడ్డి పల్లిరాఘవెందర్‌రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ బంగ్ల యాదయ్య, దశరథ్‌రెడ్డి, నర్సింగ్, హన్మంత్, బల్‌రాం, సోమ్లానాయక్, గోపాల్, రాములు, తదితరులు పాల్గోన్నారు.

## ఎదులాబాద్‌రోడ్డుపై కల్వర్ట్ నిర్మాణం పూర్తి చేయండి

-చౌరస్తాల్లో స్పీడ్‌బ్రేకర్లు వేయాలి: బొక్క

**ఘట్‌కేసర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్-అబ్దుల్లాపూర్‌మెట్ ప్రధానరోడ్డులోని చెటెరుకుంట కల్వర్టు పనులు అసంపూర్తిగా వదిలివేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఘట్‌కేసర్ మున్సిపల్ బీజేవైఎం మాజీ అధ్యక్షులు బొక్క రవీందర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కార్యాలయం ఎదురుగా ఉన్న చెటెరుకుంట కల్వర్టు నిర్మాణానికి రూ.23 లక్షలు కేటాయించి పైపులు వేయకుండా అధికారులు గుంతలు తవ్వించి వెళ్లిపోయారని ఆయన పేర్కొన్నారు. ఈరోడ్డు నిత్యం కళాశాలలు, పాఠశాలలు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ప్రైవేటు వాహనాలతో రద్దీగా ఉంటుందని అధికారులు, ప్రజాప్రతినిధులు కల్వర్టు పూర్తి చేయడంతో నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఘట్‌కేసర్ నుంచి పోచంపల్లి, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలు, రామోజీఫిల్మ్‌సిటీ, విజయవాడ జాతీయ రహదారి చేరుకోవడానికి ఆధారమైన రోడ్డును మెరుగు పరచాల్సిన అవసరముందన్నారు. ఎదులాబాద్‌రోడ్డులో బొక్కోనిగూడ చౌరస్తా, ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని రవీందర్‌రెడ్డి కోరారు.

# అయ్యప్ప స్వాముల ఆందోళనలు



మానవహారం నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు.



పరిగిలో ఫిర్యాదు చేస్తున్న అయ్యప్ప స్వాములు



కోట్‌పల్లి మండల కేంద్రంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న అయ్యప్ప స్వాములు

### తాండూరు పట్టణంలో

**తాండూరు, డిసెంబరు 30, ప్రభాతవార్త :** హైందవ ధర్మం, అయ్యప్ప స్వామి జన్మను ఉద్దేశించి కించపరిచేలా మాట్లాడిన బైరీ నరేష్‌ను వెంటనే ఆరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వామిపై అనుచిత వాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం తాండూరులో అయ్యప్ప స్వాములు అయ్యప్ప దేవాలయం నుండి ఇందిరా చౌక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇందిరాచౌక్‌లో మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. స్వాములు చేపట్టిన నిరసనకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ రజని, పలువురు హైందవులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి జననంపై అనుచిత వ్యాఖ్యలు చేసి అయ్యప్ప భక్తులు, స్వాములు, ప్రజల మనోభావాలు దెబ్బతీశారని మండిపడ్డారు. హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా, దేవుళ్లను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం, ఎగతాళి చేయడం కొంతమందికి ఫ్యాషన్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామిని ఎగతాళి చేస్తూ మాట్లాడిని బైరీ నరేష్‌ను వెంటనే ఆరెస్టు చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 24గంటలలో బైరీ నరేష్‌ను ఆరెస్టు చేసి చర్యలు తీసుకోకపోతే బంద్‌లు, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు, హైందవులు పాల్గొన్నారు.

### పరిగి పట్టణంలో

**పరిగి డిసెంబర్30, ప్రభాతవార్త :** కొడంగల్‌లో జరిగిన సభలో బైరి నరేష్ అయ్యప్ప జననం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో శుక్రవారం పరిగి పట్టణంలో అయ్యప్ప స్వాములు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బైరి నరేష్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిగి సిఐ వెంకటరామయ్యకు స్వాములు అందరూ ఫిర్యాదు చేశారు. బైరి నరేష్‌పై వెంటనే పిడి యాక్ట్ పెట్టి జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నస్కల్ అయ్యప్ప స్వాములు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

### మర్పల్లి మండలంలో

**మర్పల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త :** అయ్యప్ప సామిని మరియు భక్తులను విమర్శించిన భైరి నరేష్ అనే వ్యక్తి ని కఠినంగా శిక్షించాలని కోరుతూ మండలంలోని అయ్యప్ప స్వామి భక్తులు బిజేపి నాయకులు దార్న చెసి పోలిసులకు మెమొరండాం అందజేశారు.

### కోట్‌పల్లి మండలంలో

**కోట్‌పల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** అయప్ప మాల ధారణ చేసిన స్వాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయప్ప జననంపై అనుచిత వాఖ్యలు చేయడం పట్ల అయప్ప స్వాములు మండిపడ్డారు. శుక్రవారం నాడు కోట్ పల్లి మండల కేంద్రంలో అయప్ప స్వాములు నిరసన వ్యక్తం చేసి మండలంలోని స్వాములు అందరు బస్టాండ్ వద్దకు చేరుకోని అక్కడ స్వాములు మానవహారం ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అయప్ప స్వామి పతాంగె పాండు మాట్లాడుతూ... ఇటీవల వికారాబాద్ జిల్లా కోడంగల్‌లో జరిగిన ఓ సమావేశంలో బైరి నరేష్ అనే వ్యక్తి అయప్ప జననంపై అనుచిత వాఖ్యాలు చేయడం మంచిది కాదన్నారు. అయప్ప స్వామి జననంపై అనుచిత వ్యాఖాలు చేసిన బైరీ నరేష్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అయప్పస్వాములు, భక్తులు, పాల్గోన్నారు,

### పూడూరు మండలంలో

**పూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌లో పలు హిందూ సంఘాలు పిర్యాదు చేశాయి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాద్యక్షుడు మల్లేశం పటేల్, మండల పార్టీ అద్యక్షుడు జాజుల అనీల్, వివిధ సంఘాల నాయకులు రవిందర్, రాజుగౌడ్, శ్రీశైలం, రాఘవేందర్, రాజేష్, పాండు, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### కుల్కచర్లలో మండలంలో

**కుల్కచర్ల డిసెంబర్ 29, ప్రభాతవార్త;** కుల్కచర్ల మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు కన్నెర్ర చేశారు. తమ ఆరాధ్య దైవమైన స్వయంభువుడు ఒంకారేశ్వరుడు అయ్యప్ప పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్థిక సంఘం అద్యక్షుడు బైరి నరేష్‌పై పిడి యాక్టు నమోదు చేసి జైలుకు పంపాలని నినదించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ని అయ్యప్ప సేవా సమితి ఆద్వర్యంలో ధర్నా, అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు గురు స్వాములు పట్లోళ్ల వెంకట్రామ్‌రెడ్డి, ఈశ్వరయ్య, సతీష్ కుమార్, శివకుమార్, గణేష్, రాంచంద్రయ్య, వెంకటయ్య, బాలయ్య గౌడ్, గోపాల్, మహిపాల్, విశ్వేద్రచారి, స్వాములు సోమలింగం, బస్వరాజ్, పాలెపల్లి వెంకటయ్య, ఊటుపల్లి మహిపాల్, బండని గోపాల్‌రాజు, బిజేపి మండల అద్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్, రైతుబందు అద్యక్షుడు కేబి రాజు, సీనియర్ పాత్రికేయుడు గుండుమళ్ల రాజు మరియు హిందూ అభిమానులు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో

**కొడంగల్, డిసెంబర్ 30ప్రభాతవార్త :** అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు చేస్తు హింధువుల మనోభావాలు దెబ్బతీసేలా వాఖ్యలు చేసిన నాస్తిక సంఘం రాష్ట్ర అద్యక్షులు బైరి నరేష్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని రావులపల్లిలోని రోడ్డుపై అయ్యప్పస్వామి భక్తులు, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం హైద్రాబాద్-బిజాపూర్ జాతీయ రహదారిలోని అంబేద్కర్ చౌరస్తాలో సుమారు 2గంటల పాటు చేపట్టిన ధర్నా, రాస్తారోకోలో బీజేపీ సీనియర్ నాయకులు పున్నచంద్‌లాహోటీ, రవీందర్‌నాయక్‌లతో పాటు అయ్యప్ప భక్తులు రవీంద్రయాదవ్, బుక్క రాజు, గోపాల్ తదితరులు మాట్లాడుతు అయ్యప్పస్వామిపై భైరీ నరేష్ చేసిన అనుచిత వాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఆయనపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా అయ్యప్ప స్వామి భక్తుల ఆందోళనతో రోడ్డుపై వాహనాలు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. అంతేగాక అదేచ సమయంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అటువైపు వస్తుండగా అయ్యప్పస్వామి భక్తులు సంఘటనపై ఎమ్మెల్యేకు వివరించారు. అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి ఎస్సై రవిగౌడ్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు బుక్క విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మత విద్వేషాలను ఉపేక్షించేది లేదు : ఎస్సై రవిగౌడ్**

మత విద్వేషాలను ఉపేక్షించేది లేదని ఎస్సై రవిగౌడ్ అన్నారు. అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు చేస్తు మత విద్వేషాలను రెచ్చగోట్టేలా వ్యాఖ్యలు చేసి వ్యక్తిపై ఉన్నతాధికారుల అదేశాల మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు సబబు కాదని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినా, ఇతరుల మనోభావాలకు ఇబ్బంది కలిగే విధంగా మాట్లాడినా లేదా ప్రవర్తించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

### పెద్దేముల్ మండలంలో

**పెద్దేముల్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామి జననంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలని హిందు సంఘాల నాయకులు, అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరాస్తలో ధర్నా చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు దేవుళ్ళపై మతపరమైన వ్యాఖ్యలు చేస్తు చిచ్చు రాజేయడానికి చూసిన భైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం అయితే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం భైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలిస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. 24 గంటలలో చర్యలు తీసుకోకపోతే బం ద్‌లు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

### దోమ మండలంలో

**దోమ.డిసెంబర్ 30 ప్రభాతవార్త :** అయ్యప్పస్వామి దేవుడిని అసభ్యకరంగా మాట్లాడిన బైరి నరేశ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని దోమ మండల ఆర్ఎస్ఎస్, హిందువాహిన కార్యకర్తలు డిమాండ్ చేశారు. నరేశ్‌పైచర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం దోమ పోలిస్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యరకమంలోఆర్ఎస్ఎస్, హిందువాహిన కార్యకర్తలు శివకుమార్, మండలముదిరాజ్‌సంఘం ప్రదానకార్యదర్శి చందు, చాకలినర్సిములు, కుమ్మరి సతీష్, బంకచందు, మోత్కూర్ భజనమండలి సభ్యులు, తదితరులు పాల్గోన్నారు.



పూడూరు మండలం చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేస్తున్న పలు హిందూ సంఘాల నాయకులు



బైరి నరేష్‌కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు



ఎస్సైకి ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న అయ్యప్పస్వామి భక్తులు



పెద్దేముల్‌లో ధర్నా చేపడుతున్న అయ్యప్ప స్వాములు, నాయకులు

**మత విద్వేషాలను ఉపేక్షించేది లేదు : ఎస్ఐ నయూమోద్దీన్**

**బొంరాస్‌పేట్, డిసెంబర్30, ప్రభాతవార్త :** అయ్యప్ప స్వామీపై అనుచిత వాఖ్యలు సబబుకాదని బొంరాస్‌పేట్ ఎస్ఐ నయూమోద్దీన్ అన్నారు. ఎవరైన ఇలాంటి చర్యలకు పాల్పడినా, ఇతరుల మనోభావాలకు ఇబ్బంది కల్గించే విధంగా మాట్లాడిన ప్రవర్తించినా చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బైరి నరేష్‌పై కొడంగల్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని అయన అన్నారు. మండలంలో ఎక్కడైన మీటింగ్‌లు నిర్వహించేటప్పుడు మీటింగ్ నిర్వహకులు ఇలాంటి వారిని ప్రోత్సహించకూడదని, ప్రోత్సహిస్తే వారిపైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ నయూమోద్దీన్ అన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-యువతకు ప్రాధాన్యత కల్పించాలి : ఎమ్మెల్యే ఆనంద్

**మర్పల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
గ్రామస్థాయి నుండి బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డా,మెతుకు ఆనంద్ అన్నారు శుక్రవారం నాడు మండలంలోని భూచన్‌పల్లి గ్రామంలో ఎర్పటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు వేయాలని 100 ఓటర్లకు ఒక్కరిని నియమించాలని కోరారు యువకులకు పార్టీలో ప్రదాన్యత కల్పించాలని నూతన ఓటర్లను నమోదు చేయించాలని ఆన్నారు. ప్రతిపక్షాలకు దీటుగా ప్రతి ఒక్కరు స్పందించాలని కోరారు. సోషల్ మీడియను వాడుకోవాలని ఆయన కోరారు. గ్రామాల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించెందుకు మీతో నేను కార్యక్రమం తీసుకొని అన్ని గ్రామాలు పర్యటించడం జరుగుతుందని ప్రజా సమస్యలు తెలుసుకునేందు పార్టీ కార్యలయం వద్ద మీతో నేను బాక్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని తను అందుబాటులో లేకున్నప్రజా సమస్యలు చిటీలు రాసి బాక్సులో వేయలని కోరారు. ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను పొందుతు ప్రభుత్వాన్ని విమర్శించే వారికి సరైన సమాదానం చెప్పాలని కార్యకర్తలను కోరారు. 13గ్రామపంచాయితీల నుండి సమావేశానికి వచ్చిన సర్పంచ్‌లు ఎంపిటీసిలు సమావేశానికి రాగా పార్టీ బలోపెతం కోసం పార్టీలో పాలు సరిదిద్దె విధానాల కొసం ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు సమావేశానికి జెడ్పిటీసి మదుకర్ అధ్యక్షత వహించారు ఈమావేశంలో పార్టీ అధ్యక్షులు శ్రికాంత్‌రెడ్డి ఉపాద్యక్షులు అశోక్ సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు ఉపాద్యక్షులు మొహన్‌రెడ్డి శ్రీనివాస్ మండల యువజన అద్యక్షులు మదు సీనియర్ నాయకులు ప్రభాకర్‌గుప్త తదితరులు పాల్గోన్నారు. అంతకుముందు మండలంలోని మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే సందర్శించారు పాటశాలలోని తరగతులను వంటశాలను పరిశీలించారు విద్యార్థులను సమస్యలు అగిగి తెలుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

## నిధులు కేంద్రానివి...పెత్తనం రాష్ట్రానిది

-హామీలను తుంగలో తొక్కిన కెసిఆర్ సర్కార్

-జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడు ధ్వజం

**యాలాల డిసెంబరు 30, ప్రభాతవార్త :** ఎనిమిదేళ్ల బిఆర్ఎస్ సర్కార్ హాయంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని వికారాబాద్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడు ఆరోపించారు. కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రజలను మభ్య పెట్టడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ఏకైక సర్కార్ బిఆర్ఎస్‌దేనని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం పేర్కంపల్లి, పేర్కంపల్లి తాండా, ఎన్కేపల్లి గ్రామాలలోబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు కె.హన్మంతు, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్‌యాదవ్, తాండూరు కన్వీనర్ రజనీకాంత్‌లతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామల్లోని కాంగ్రేస్, బిఆర్ కార్యకర్తలు, నాయకులు మురళీకృష్ణగౌడు, రమేష్‌ల ఆద్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని పునరుధ్ఘాటించారు. దళితులకు 3 ఎకరాల భూమి, రైతు రుణ మాఫీ, డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితుడిని ముఖ్యమంత్రిని చేయడం. కెజి టు పిజి ఉచిత విద్య, నిరుద్యోగ బృతి తదితర హామీలను విస్మరించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ ఇవ్వడం ఖాయమన్నారు. ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారనిమురళి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో యువత స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామం నుంచి టిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భారతీయ జనాతా పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఇప్పటివరకూ జరిగిన అభివృద్ది పనులు కేంద్రం విడుదల చేసిన నిధులలేనని ఆయన చెప్పుకొచ్చారు. పేర్కంపల్లి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకు వారు భూమి పూజ చేశారు. అనంతరం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ తల్లి హేరాబేన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవినాయక్, శెంకర్‌రెడ్డి, వెంకటేష్, అరుణ్, లక్ష్మప్ప, ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి తీర్థం పుచ్చుకుంటున్న కాంగ్రేస్, బిఆర్ఎస్ నాయకులు

## కూచిపూడిలో ప్రతిభను చాటుకున్న గంగోత్రి విద్యాలయ విద్యార్థీనులు

-హీరో సుమన్ చేతుల మీదుగా బహమతుల ప్రధానం



హీరో సుమన్‌చే బహుమానం అందుకుంటున్న గంగోత్రి విద్యాలయ విద్యార్థినీలు

**పెద్దేముల్, డిసెంబరు 30, ప్రభాతవార్త:**
పైడా ఇంటర్‌నేషనల్ మొదటి సారిగా హైద్రాబాద్‌లో నటరుద్ర కళామహోత్సవంలో తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన కూచిపూడిలో తాండూరుకు చెందిన గంగోత్రి విద్యాలయ విద్యార్థీనీలు తమ ప్రతిభను చాటుకున్నారు. ఇట్టి కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హీరో సుమన్ చేతుల మీదుగా గంగోత్రి విద్యార్థీనీలు చందన, భావన, సౌమ్యగౌడ్, హర్షిత, గాయత్రిలకు ప్రోత్సహక సర్టిపికేట్లతో పాటు జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ కూచిపూడిలో విద్యార్థీనీలు చాల చక్కగా తమ ప్రతిభను చాటడం అభినందనీయమని అన్నారు. విద్యార్థీనీలను అన్ని రంగాలలో రాణించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా గంగపురం పద్మ, మహీళాసంఘం అధ్యక్షురాలు భావన, పెడపకాలు పౌండర్ డైరెక్టర్ ఆఫ్ కూచిపూడి అర్టిస్లు అరుణసాయికుమార్, మెడిటేషన్ మాస్టర్ ఆఫ్ తాండూరు ఇందూరు రాములు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థీనీలు తమ ప్రతిభను చాటి గంగొత్రి విద్యాలయాకు మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకురావడంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు.

## విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలి : ఎంపిపి, జడ్‌పిటిసి



టిఎల్ఎం మేళాను తిలకిస్తున్న యంపిపి, జడ్‌పిటిసి తదితరులు

**పెద్దేముల్, డిసెంబరు 30, ప్రభాతవార్త:**
విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని యంపిపి టి.అనురాధరమేష్, జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం కందనెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన టిఎల్ఎం మేళాను యంపిపి అనురాధ, జడ్‌పిటిసి ధారాసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత సామర్థ్యాలను పెంపొందించేందుకు టిఎల్ఎం మేళా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు చూస్తు ప్రాక్టికల్‌గా చదవడం ద్వారా సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులకు ఉత్తమమైన భోధనలను అందించే భాద్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని గుర్తుచేశారు. కష్టంతో పాటు ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, మండల విద్యాదికారి వెంకటయ్య గౌడ్, వైస్ యంపిపి మధులత, సర్పంచ్ టి, మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు డి.రాములు, అక్కమహాదేవి, శాంతప్ప, మండల పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్, ప్రధానకార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల కోసం పోరాడతాం : రామన్నమాదిగ

-పాదయాత్ర ప్రారంబించిన ఉద్యమకారులు

**దోమ.డిసెంబర్ 30 ప్రబాతవార్త :**
మండలంలో ఉన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర ప్రారంభించినట్లు దళితబహుజన ఐక్యవేదిక జాతీయకన్వీనర్ రమేష్, జిల్లా కన్వీనర్ రామన్నమాదిగ పేర్కొన్నారు. దోమ మండలములోని సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25 తేదిన మండలములోని గుండాల్ గ్రామమునుండి పాదయాత్ర ప్రారంబించగ, గురువారంనాడు దోమ మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందనివిమర్శించారు. దోమ మండలములో అభివృద్ధి కుంటుపడిందని, రోడ్లు, డబుల్‌బెడ్‌రూములు, నిరుద్యోగ సమస్యలు, భూముల సమస్యలు వేంటనెపరిష్కరించాలని కోరారు. వికారాబాద్‌జిల్లాలో మండలాల వారిగా జనవరి నెల 26 వ తేదివరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.... ఉద్యమాల కోసం సంఖ్య చిన్నగా ఉన్న లక్ష్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని అప్పుడే సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందని అన్నారు. దరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం దోమ మండలంలో సమస్యలను పరిష్కారించాలని కోరుతూ దోమ తహాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గ సభ్యుడు రమేశ్‌గౌడ్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్‌రెడ్డి, రామన్న